# అడల్ట్స్ ఓన్లీ కథ



# నీలికళ్ళ సుందరి

కార్తీక్ కళ్ళు పెద్దవి చేసుకుని గదిలో తనకి కొద్ది దూరంలో నిలబడి ఉన్న అందమైన అమ్మాయిని చూస్తున్నాడు. ఆమె అతన్ని చూసి చిన్నగా నవ్వింది.

''ఏమిటే అలా చూస్తున్నావు?'' అని అడిగింది.

''నీ అందాన్ని''

''ఏం దగ్గర్నుంచి చూడకూడదా?''

''దగ్గరకు వస్తే దృష్టి పరిధి తగ్గిపోతుంది''

''అయితే అక్కడే ఉండిపోతావా?''

''కళ్ళు తృప్తి చెందాక వస్తాను''

''అంతేలే. అందాల ఆస్వాదనను సరసుడు కళ్ళతో ప్రారంభిస్తే మూర్ఖుడు చేతులతో ప్రారంభిస్తాడు''

''నీలో చాలా సంగతుంది'' అన్నాడతను.

''పేపరు మొత్తం చూడకుండా మార్కులు వేసేసేలా ఉన్నావే''

''అంత అదృష్టమా?''

''మనసుకి నచ్చినవాడు సరసుడు కూడా అయితే వడ్డించిన విస్తరి కాకుండా ఉండగలనా?'' అని ఆమె పైటను తొలగించింది. ఆమె యవ్వనం అతనిని మంత్ర ముగ్ధుణ్ణి చేసింది. ఆమె చేతులను వెనక్కి మడిచి జాకెట్ హుక్స్‌ని తొలగిస్తున్న భంగిమ ఆమె అందాలకు ఊతమిచ్చింది. జాకెట్ తన కర్తవ్యం నుంచి నిష్క్రమించింది. ఇంకో బంధనం ఆమె వంటిమీద ఉండి ఉంటుందని ఊహించిన అతను బ్రా సహకారం లేకుండా మేము నిలబడగలం అన్నట్టు సూటిగా చూస్తున్న ఆమె సంపదను చూసి కళ్ళు తిప్పుకోలేకపోయాడు. అతని గుండె రెట్టింపు వేగంతో కొట్టుకుంటోంది.


ఆమె ఫంటిమీద లంగా మాత్రమే ఉంది. ఆమె సిగ్గుపడలేదు. ఏమీ దాచుకోవడానికి ప్రయత్నించలేదు. నడుము మీద చేతులు పెట్టుకొని, తల కొద్దిగా పక్కకు వంచి, చిలిపిగా నవ్వుతూ అతన్నే చూస్తోంది.

''దూరపుకొండలు నునుపు అన్న సామెత తప్పని నాకిపుడు అనిపిస్తోంది'' అన్నాడతను కొద్ది సేపటికి తేరుకుని.

''నగ్న సత్యాలను కనుక్కుంటున్నావన్న మాట''

''ఇంకా శోధించాల్సింది చాలా ఉంది'' అని అతను ఆమెకేసి నడిచాడు. వారి మధ్య దూరం ఒక్కొక్క అడుగే తగ్గుతోంది. ఆమె తన చేతికి అందేంత దగ్గరకి వచ్చేసాడు. ఆమెను చేతులతో బంధించడానికి ఒక్కక్షణం దూరంలో ఉన్నాడనగా అతను ఉలిక్కిపడి లేచాడు. కొన్ని క్షణాల పాటు అతనికి తను ఎక్కడున్నాడో అర్థం కాలేదు. అప్పటిదాకా తను కలగన్నానని అర్థం అయ్యాక అతను విచారించాడు. ఛ..ఛ..ఎంత పొరపాటు జరిగిపోయింది. ఇంకొన్ని క్షణాలపాటు కలని కంటిన్యూ చెయ్యగలిగి ఉంటే ఆమె తనకి దక్కి ఉండేది. కనీసం కలనోనైనా అదృష్టాన్ని అందుకోలేకపోయాడు.

ఇలాంటి కల రావడం కార్తీక్‌కి ఇది మొదటిసారి కాదు. ఇంతకుముందు చాలాసార్లు ఇలాంటి కలే కొన్ని తేడాలతో వచ్చింది. గమ్మత్తుగా అన్ని కలలలోనూ కనబడే అమ్మాయి మాత్రం ఒక్కర్తే. ఆమె మొహం కొంత అస్పష్టంగా ఉన్నా ఆమె తేనెరంగు కళ్ళను మాత్రం తను ప్రతీ కలలోనూ స్పష్టంగా చూస్తున్నాడు. దానితో పాటు అతను చూసిన మరో గుర్తు ఆమె కుడి వక్షం మీద ఉన్న పుట్టుమచ్చ. అసలు ఆ అంద



**లత**

**శృంగార కథల పోటీలో బహుమతి అందుకున్న రచన**

మైన అమ్మాయి ఈ భూమిమీద నిజంగా ఉందా? ఆమెకి సరిగ్గా అక్కడే పుట్టుమచ్చ ఉంటుందా? పుట్టుమచ్చ సంగతి ఏమో కానీ మానవమాత్రుడు తానే ఊహించిన అందాన్ని బ్రహ్మ సృష్టించకుండా ఉంటాడా?

అతనికి చాలాకాలం క్రితం జరిగిన సంగతి గుర్తుకు వచ్చింది. అప్పటికే ఆ కల కొన్నిసార్లు వచ్చి ఉంది. అతను ఆ కల సంగతిని తన స్నేహితుడు రవీంద్రకు చెప్పాడు. రవీంద్రకి చాలామంది అమ్మాయిలతో పరిచయం ఉంది. కొన్ని పరిచయాలు సినిమా హాలు దగ్గర ఆగిపోతే, మరికొన్ని పడకటింటి దాకా చేరాయని కార్తీక్‌కి తెలుసు. ఆ కల సంగతిని విని రవీంద్ర తేలిగ్గా కొట్టి పారేశాడు.

## గుడ్‌గాళ్ అశిన్

ఈరోజుల్లో సాధారణ అమ్మాయిలకే బాయ్‌ఫ్రెండ్స్ చాలావరకు కామన్ అయిపోతుంటే ఇక సినిమా హీరోయిన్ల సంగతి చెప్పేదేముంటుంది? కానీ తనకి ఏ బాయ్‌ఫ్రెండూ లేడని అసలు అలాంటివి తనకు నచ్చవని ఖరాఖండీగా చెబుతుంది అశిన్. 'పార్టీలకు వెళ్లడం, అబ్బాయిలతో చెట్టాపట్టాలేస్కుని తిరగడం లాంటివి నాకు అస్సలు నచ్చవు. మా పేరెంట్స్‌తో గడపడం అంటేనే నాకెంతో ఇష్టం' అంటుంది అశిన్. ఇక ఆమె పెళ్లి గురించిన ఆలోచనలైతే ఇప్పట్లో లేనే లేవట.



''ఈ వయస్సులో ఆడపిల్లలు కలలోకి రాకపోతే ఆశ్చర్యపడాలి కానీ వస్తే ఆశ్చర్యపడేదేముంది?''

''ఒకే అమ్మాయి తరచుగా కలలోకి వస్తోంది. ఆ అమ్మాయిని నేను ఇంతకు ముందు చూడలేదు. ఆ అమ్మాయివి తేనెకళ్ళు. ఆమె కుడి చెస్ట్ మీద పుట్టుమచ్చ కూడా ఉంది''

''నిజంగానే? అక్కడ పుట్టుమచ్చ ఉన్న ఆడది దొరికితే నీ అదృష్టం. పడకగదిలో స్వర్గసుఖం ఇస్తుందనుకో. ఒక్కసారి అటువంటి ఆడది దొరికితే నాలాంటి వాడు కూడా ఇంకో అమ్మాయి కేసి కన్నెత్తి చూడడు'' అన్నాడు రవీంద్ర.

''ఇన్నిసార్లు నా కలలోకి వచ్చిందంటే ఆ అమ్మాయి నాకే రాసిపెట్టి ఉందేమో'' ఆశగా అన్నాడు కార్తీక్.

''సరేలే. నాకు సినిమా హీరోయిన్లు చాలా మంది కలలోకి వస్తుంటారు. వాళ్ళంతా నాకు దక్కుతారేమిటి?'' వేళాకోళంగా నవ్వుతూ అన్నాడు రవీంద్ర.

నా కలలోకి అంతటి అందగత్తె వచ్చిందని ఈ వెధవకి కుళ్ళు అని మనసులో అనుకున్నాడు కార్తీక్.

ఆ తర్వాత కొంతకాలానికి కార్తీక్ పెద్ద జ్యోతిష్కుణ్ణి కలిసాడు. అతను అవీ ఇవీ చెప్పాక కార్తీక్ తన కల సంగతి చెప్పి దాని అర్థం ఏమిటని అడిగాడు. అతను కార్తీక్ చేతిని మరోసారి పరిశీలించి చూసి ''ఆ పుట్టుమచ్చ ఉన్న అమ్మాయే నీకు భార్యగా వస్తుంది. అప్పటినుంచి నువ్వు పట్టిందల్లా బంగారం అవుతుంది'' అన్నాడు. అయితే శారీరక సుఖమే కాకుండా ఆర్థికంగా కూడా కలిసివస్తుందన్నమాట ఆ అమ్మాయి వలన. ఆ అమ్మాయిని పట్టుకోవడం ఎలా అన్నదే ఇప్పుడు సమస్య. ఆమె ఎక్కడుందో? తనకి ఎదురుబడుతుందా? జ్యోతిష్కుడు భరోసా ఇచ్చాడుగా. ఏమో వెదకబోయిన తీగ కాలికి తగిలినట్టుగా అప్రయత్నంగానే ఆమె కనిపిస్తుందేమో.

★ ★ ★

కార్తీక్ డిగ్రీ పూర్తిచేసి కొన్ని సంవత్సరాలు అక్కడ, ఇక్కడ టెంపరరీ ఉద్యోగాలు చేసాడు. పర్మినెంటు ఉద్యోగం మాత్రం దొరకలేదు. అతను అందగాడు. మంచి పర్సనాలిటీ ఉంది. ఎప్పుడూ ఇన్‌షర్ట్ చేసుకుని, కళ్ళద్దాలు పెట్టుకుని, బట్ట నలగ నీయకుండా, క్రాఫ్ చెదరనీయకుండా నీట్‌గా ఉంటాడు. అతని అందం నచ్చి కొందరు ఆడపిల్లలు దగ్గరవబోయారు. కానీ ఆడదయితే చాలు ఎవరో ఒకరు అనుకునే టైప్ కాకపోవడం వలన అతను ఎవరినీ దగ్గరకు రానివ్వలేదు. కార్తీక్‌కి ఆడదాని అందం మీద కొన్ని అభిప్రాయాలున్నాయి. కలలో కనబడిన అమ్మాయి అతని ఊహలకి అనుగుణంగా ఉంది.

ఆ జ్యోతిష్కుడు ఆమె తనకి దక్కుతుందని భరోసా ఇచ్చి రెండేళ్ళు దాటిపోయింది. ఆమె మాత్రం కనబడలేదు. మరికొన్ని సార్లు కలలోకి వచ్చిందంతే. అసలు ఆమె కనబడుతుందా లేదా? అనే వర్రీలో అతనున్నాడు.

కార్తీక్‌కి ఒక కంపెనీలో ఎకౌంటెంట్‌గా పర్మినెంటు ఉద్యోగం వచ్చింది. అమ్మయ్య ఒక సమస్య తీరింది అనుకున్నాడు అతను. ఆరోజు మరింత ట్రిమ్‌గా తయారయి ఆఫీసుకు వెళ్ళాడు. మేనేజర్ అతని అపాయింటుమెంట్ ఆర్డరు చూసి, అటెండర్‌ని పిలిచి అతన్ని ఎకౌంట్స్ మేడమ్‌గారి దగ్గరకు తీసుకు వెళ్ళమని చెప్పాడు.

కార్తీక్‌ని తీసుకువెళ్ళిన అటెండర్ ఒక టేబుల్ ముందు ఆగాడు. ఆ టేబుల్ దగ్గర ఒక అమ్మాయి తలవంచుకుని రాసుకుంటోంది. మేడమ్ అంటే ఈ అమ్మాయేనా అనుకున్నాడు కార్తీక్. అలికిడికి ఆమె తలెత్తింది. ఆమె మొహం చూడగానే కార్తీక్‌లో ఒకేసారి ఆశ్చర్యం, ఆనందం ముప్పిరిగొ

## దియా ఉవాచ

హైదరాబాద్ అమ్మాయే అయినా ముంబాయిలో పెరిగి అక్కడే బాలీవుడ్‌లో రాణిస్తోన్న దియామీర్జా- 'నా రిలేషన్స్ అన్నీ ఎంతో నిజాయితీతో వుంటాయి. సినిమా స్టార్లంటే చాలామందిలో చాలా చులకన భావం వుంటుంది. కానీ ఇలాంటి అభిప్రాయాల్లో నిజం ఎంత మాత్రం వుండదు. ఫర్దీన్ ఖాన్, అక్షయ్ కపూర్, నిర్మాత సంజయ్ గుప్తాలతో నాకు లింకులు పెట్టి ప్రచారం చేశారు ఈమధ్య. కానీ వాటిలో ఎలాంటి నిజమూ లేదు. అయినా పుకార్లని నేను అస్సలు పట్టించుకోను' అని సెలవిచ్చింది దియా.



న్నాయి. ఆమె ఎవరో కాదు తన కలలోకి వచ్చి కలవరపెట్టే తేనె కళ్ళ సుందరే. తనెంత అదృష్టవంతుడు. పర్మనెంట్ ఉద్యోగం దొరికింది. అదీ తన కలల రాణి ఆఫీసులో. అతనికి ఎగిరి గెంతాలనీ, పిచ్చిపిచ్చిగా డాన్స్ చెయ్యాలనీ అనిపించింది. బలవంతంగా నిగ్రహించుకున్నాడు. ఆమె తనని తాను పరిచయం చేసుకుని అతని వివరాలు అడిగింది. అతను అన్నిటికీ సమాధానమిచ్చి తన సీట్ చూపిస్తే వెళ్ళి కూర్చున్నాడు.

ఆమె పేరు రవళి. ఎకౌంట్స్ ఆఫీసర్. అన్నిటికన్నా ముఖ్యం ఆమెకింకా పెళ్ళి కాలేదు. ఈ వివరం మాత్రం ఆమె చెప్పలేదు. ఆమె మెడను చూసి అతనే తెలుసుకున్నాడు. అవునుమరి పాపం ఎలా పెళ్ళి అవుతుంది? పెళ్ళాడాల్సిన తను ఎక్కడో ఉండిపోయాడు ఇంతకాలం. ఇంక తన స్వప్నం ఫలించే రోజు ఎంతో దూరంలో లేదు అనుకున్నాడతను.

ఆమె తనకన్నా పెద్ద పొజిషన్‌లో ఉందనికానీ, ఆమె ఒప్పుకోకపోవచ్చు అని కానీ, ఏ ఇతర అడ్డంకులైనా రావచ్చని కానీ అతనికి ఏ కోశానా అనుమానం రాలేదు. విధి ఇంతగా సహకరించి ఆమె ఉన్న చోటుకి తనను లాక్కు వెళ్ళినప్పుడు తమ పెళ్ళిమాత్రం ఎందుకు జరగదు అనేది అతని అభిప్రాయం.

ప్రతిరోజూ కార్తీక్ తన సీట్ వర్క్‌ని ఎప్పటికప్పుడు చకచకా కంప్లీట్ చేసేసుకుని ఆమె వర్క్‌లో హెల్ప్ చేసేవాడు. దానివలన ఆమెకు తనమీద మంచి అభిప్రాయం ఏర్పడుతుంది. అంతేకాకుండా ఆమె టేబుల్ దగ్గర కూర్చుని ఆమెతో డిస్కస్ చేస్తూండవచ్చు. ఆమాత్రం అవకాశం దొరికితే చాలు అతనికి. పనిచేస్తూనే కబుర్లు చెప్పేవాడు, జోక్‌లు వేసి నవ్వించేవాడు.

కొద్దిరోజులలోనే ఇద్దరూ ఫ్రెండ్స్ అయిపోయారు. ఆమె తను అతనికి బాస్‌ననే విషయమే మరిచిపోయింది. అతనితో ఫ్రీగా మాట్లాడేది. నవ్వేది. అతనికి మాత్రం ఆమె అందంగా నవ్వుతున్నప్పుడో, ఆమె చున్నీ పక్కదారి పట్టినప్పుడో కలలోని ఆమె రూపం కనుల ముందర మెదిలి మనసులో అలజడి రేగేది. మామూలుగా మాట్లాడలేకపోయేవాడు.

ఒకరోజు కార్తీక్ ''రవళీ ఈ ఫైలు చూసావా నువ్వు'' అని నాలిక కరచుకుని ''సారీ మేడమ్'' అన్నాడు. అతను తన పేరు పలికిన తీరు, నువ్వు అని అనడం ఆమెకి చాలా ఆనందం కలిగించింది. అతను ఎప్పుడూ అలాగే చనువుగా పిలిస్తే బాగుండును అనుకుంది కానీ పైకి ఏమీ అనలేదు. కానీ ఆమె ఉద్దేశ్యం అతనికి అర్థమవుతూనే ఉంది.

★ ★ ★

ఆ రోజు రవళి తెల్లచీర కట్టుకుని, తలనిండా పూలు పెట్టుకుని ఆఫీసుకి వచ్చింది. తల స్నానం చేసి రావడం వలన స్వేచ్ఛగా ఎగురుతున్న జుట్టు ఆమె మొహం మీద పడుతోంది. కార్తీక్‌కి ఆమెను చూడగానే మతిపోయింది. భయం కూడా వేసింది. ఇంతటి అందగత్తె తనకి దక్కుతుందా? మధ్యలో ఎవరైనా ఎగరేసుకుని పోరు కదా?

''మెనీ మెనీ హేపీ రిటర్న్స్ ఆఫ్ ది డే'' అన్నాడు ఆమెను సమీపించి.

''థేంక్స్..కానీ ఈరోజు నా బర్త్‌డే అన్న సంగతి మీకెలా తెలుసు'' ఆశ్చర్యంగా అడిగిందామె.

''బాస్‌లకు సంబంధించిన ముఖ్య వివరాలను తెలుసుకోవడం సబార్డినేట్స్‌కి చాలా అవసరం. అందులోనూ మీలాంటి అందమైన బాస్‌ల గురించి. ఇది మీకు నా బర్త్‌డే గిఫ్ట్'' అని అప్పటి దాకా వెనక్కి ఉంచిన చేతిలో ఉన్న పేకెట్‌ని ఆమె చేతికి ఇచ్చాడు.

''విషెస్ చెప్పారుగా చాలు. గిఫ్ట్ ఎందుకు?'' అంది.

''నా అభిమానం కొద్దీ ఇచ్చాను. ప్లీజ్ తీసుకోండి మేడమ్'' అభ్యర్థనగా అన్నాడు.

తన బర్త్‌డే ఏ రోజో తెలుసుకుని శ్రద్ధగా గిఫ్ట్ తీసుకురావడం ఆమెకు ఆనందాన్నిచ్చింది. ఆమె ఆ పేకెట్‌ని ఓపెన్ చేసింది. అది బంగారు రంగులో ఉన్న వాచీ.

''ఇంత ఖరీదైన గిఫ్ట్ ఎందుకు కొన్నారు. నాకేం నచ్చలేదు మీరు చేసిన పని'' చిరుకోపంగా అంది కానీ ఆమెకు ఆ వాచీ బాగా నచ్చింది.

''అది పెద్ద ఖరీదైన గిఫ్ట్ కాదు. మీ ఒక్క చిరునవ్వు ముందు అది వెలవెల బోతుంది. మీరు సాయంత్రం పార్టీ ఇస్తే, అందులో ఈ గిఫ్ట్ ఇస్తే అందంగా ఉంటుంది. కానీ మీకు అలాంటి అలవాట్లు లేవుగా'' అన్నాడు.

''బర్త్‌డేకి అంత హడావుడి చెయ్యడం అవసరమా?''

''అలా అనకండి. అసలు, మనిషిగా పుట్టడం అనేదే గొప్ప విషయం. ఆ రోజుని ప్రతీవాళ్ళు సెలబ్రేట్ చేసుకోవాలి. నాలాంటి వాళ్ళు కోకొల్లలుగా పుడుతుంటారు. కానీ మీలాంటి వాళ్ళు అరుదుగా పుడతారు. కాబట్టి మీరు గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకోవాలి''

''ఎక్కువగా పొగిడేరు. ఏనీవే మీ మాటలకి, గిఫ్ట్‌కి థేంక్స్''

''నేను కూడా మీకు థేంక్స్ చెప్పాలి''

''దేనికి?''

''దానికి రెండు కారణాలున్నాయి. పంజాబీ

డ్రెస్‌లు చూసి, చూసి విసుగెత్తింది. చక్కగా చీర కట్టారు. కళ్ళకి ఆహ్లాదకరంగా ఉంది. రెండు- బర్త్‌డే అని సెలవు పెట్టకుండా ఆఫీసుకి రావడం వలన మిమ్మల్ని ఇంత అందమైన గెటప్‌లో చూసే అదృష్టం కలిగింది. ఏ యాడ్ ఏజెన్సీ వాడో మిమ్మల్ని చూస్తే అమాంతం మోడల్‌గా తీసేసుకుంటాడు. మరోమాట ట్రాఫిక్ సేఫ్టీ దృష్ట్యా ఈ చీర మాత్రం ఎప్పుడూ కట్టకండి''

''అయ్యబాబోయ్ ఇన్ని పొగడ్తలే. ఉబ్బి లావయిపోతాను'' ఆనందంగా నవ్వుతూ అంది.

''నష్టమేమీ లేదు. చక్కనమ్మ చిక్కినా అందమే అని పెద్దలు అంటే, లావణ్యారాశి లావయినా అందమే అన్నారు నావంటి చిన్నలు'' అన్నాడు అతను.

ఆ రోజంతా కార్తీక్ పనిమీద ధ్యాస పెట్టలేకపోయాడు.

★ ★ ★

ఆ సాయంత్రం ఆఫీసు అయ్యాక ఇద్దరూ బయటకు వచ్చారు. ప్రతిరోజూ వాళ్ళిద్దరూ బస్‌స్టాప్ దాకా కలిసి వచ్చి తమ తమ బస్ ఎక్కుతుంటారు. అలా ఆమెతో కలిసి నడుస్తుంటే అతనికి గర్వంగా ఉంటుంది. ఈరోజు ఎలాగైనా పుట్టుమచ్చ గురించి తెలుసుకోవాలనుకున్నాడు.

''ఇవాళ బర్త్‌డే సందర్భంగా స్పెషల్ ప్రోగ్రాంస్ ఏమీ లేవా?'' అని అడిగాడు అతను.

''పొద్దున్న గుడికి వెళ్ళాను'' అంది.

''అయితే రాత్రికి పురాణకాలక్షేపం ఏర్పాటు చేసారన్నమాట'' సీరియస్‌గా అన్నాడు. ఆమె నవ్వుని పెదవుల మధ్య దాచింది.

''ఇది పెద్ద క్రైమ్'' అన్నాడు.

''ఏది పురాణ కాలక్షేపమా?''

''కాదు. నవ్వుని దాచడం. దేవుడు, నిస్తేజంగా ఉన్న ఈ ప్రపంచాన్ని ఆహ్లాదకరంగా మార్చడం కోసం మీలాంటి అందమైన అమ్మాయిలను సృష్టించి, అది సరిపోనట్టు నవ్వు అనే వరాన్ని ప్రసాదించాడు. దేవుడు మాకోసం మీకిచ్చిన వరాన్ని దాస్తున్నారంటే ఎంత అన్యాయం?''

''ఈ విషయాన్ని దేవుడు స్వయంగా మీ కలలోకి వచ్చి చెప్పినట్టున్నాడు''

''దేవుడు కాదు కానీ ఒక దేవత తరుచు నా కలలోకి వస్తోంది...ఎవరని అడగండి''


''అడక్కపోయినా చెబుతారుగా''

''మీరే నా కలలోకి వచ్చేది''

''ఇలాంటి కబుర్లు 16 ఏళ్ళ అమ్మాయి దగ్గర చెబితే సరదాగా వింటుంది'' అని పైకి అంది కానీ ఆమెకి అతనన్న మాట మధురంగా వినిపించింది.

''నేను అబద్ధం ఆడుతున్నాననుకుంటున్నారా? నా కలలకి ఋజువుంది'' అన్నాడు. పుట్టుమచ్చ గురించి జాగ్రత్తగా మాట్లాడకపోతే చెంపపేలినా పేలగలదు.

ఆ టాపిక్ ఎలా ఎత్తాలా అని ఆలోచించి ''నా చేతిమీద ఈ పుట్టుమచ్చ చూసారా. ఇది ఉన్న వాళ్ళకి మంచి మనసు ఉంటుంది. ప్రేమించిన అమ్మాయి భార్యగా లభిస్తుంది'' అన్నాడు.



## క్రేజీ కాంబినేషన్

**నేటి హిట్ చిత్రాల దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళికి గురువు కె.రాఘవేంద్ర రావు అన్న సంగతి తెలిసిందే కదా! శిష్యుడి దర్శకత్వంలో గురువు మెగాస్టార్ చిరంజీవి హీరోగా ఓ చిత్రాన్ని నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నట్టు వినికిడి. ఇదే గనక నిజమైతే ఈ కాంబినేషన్‌కి ఎంతటి క్రేజ్ వుంటుందో ఊహించవచ్చు. రాఘవేంద్రరావు నిర్మాత, రాజమౌళి దర్శకత్వం, హీరో మెగాస్టార్ అంటే ఇక చెప్పేదేముంది? అన్నీ గనక కుదిరితే ఈ సినిమా వచ్చే జనవరి నుంచి షూటింగ్ జరుపుకోవచ్చు!**

''ఇలాంటివి నమ్ముతారా మీరు''

''పుట్టుమచ్చల గురించి పెద్ద శాస్త్రమే ఉంది. మీ పుట్టుమచ్చల వివరాలు ఇచ్చేరంటే మీ గతం, భవిష్యత్తు పూసగుచ్చినట్టు చెప్పగలవారున్నారు'' అన్నాడు. అంతలో తన బస్ రాడంతో ఆమె బస్సెక్కి వెళ్ళిపోయింది.

రాత్రి ఎనిమిదింటికి రవళికి ఫోన్ వచ్చింది.

''కార్తీక్‌ని''

''ఏం బాబూ ఈరోజు తాలూకు పొగడ్తలు బేలెన్స్ ఏమైనా ఉన్నాయా?''

''పొగడ్తలు కాదు మేడమ్. మీరు తరుచు నా కలలోకి వచ్చేవారన్నానుగా. అప్పుడు నేను ఒక పుట్టుమచ్చ చూసాను''

''ఆ టాపిక్ వదిలేసి, వేరే ఏదైనా చెప్పండి''

''మీకు కుడి చెస్ట్ మీద పుట్టుమచ్చ ఉంది కదా?'' తెగించి అడిగేసాడు.

''నువ్వేదో మంచివాడివనుకున్నాను. కామన్ సెన్స్ లేదా? ఆడవాళ్ళతో ఇలా చీప్‌గా మాట్లాడతావా? ఇడియట్'' అని ఆమె విసురుగా ఫోన్ పెట్టేసింది.

నిజమే. ఇలా మాట్లాడితే ఏ ఆడదైనా తిడుతుంది. కానీ అడగకపోతే ఋజువయ్యేదెలా? ఆమెకి ఆ పుట్టుమచ్చ ఉందో లేదో తెలియకుండా ప్రొసీడ్ అయ్యేదెలా. ఆమె అందంగానే ఉంటుంది. కానీ పుట్టుమచ్చ ఉంటేనే కదా అదృష్టం, స్వర్గసుఖం దక్కేది. రేపు రవళి మేనేజర్‌కి రిపోర్టు చేస్తుందేమో. గొడవ అవదు కదా.

మర్నాడు, ఆ తర్వాత రోజు కూడా రవళి ఆఫీసుకి రాలేదు. కారణం తెలియదు. అతనికి చాలా దిగులుగా అనిపించింది. మూడోరోజు ఆమె ఆఫీస్‌కి వచ్చింది. సీరియస్‌గా తన పని తాను చేసుకుంటూ అవసరమైనంత వరకు మాత్రమే మాట్లాడింది. అతను ఆమెతో మాట్లాడే ధైర్యం చెయ్యలేకపోయాడు. అతనికి ఆరోజు చాలా భారంగా గడిచింది. సాయంత్రం అయిదు దాటింది. ఒకరొకరు వెళ్ళిపోతున్నారు. అతను ధైర్యం తెచ్చుకుని ఆమెను సమీపించాడు.

''సారీ మేడమ్. మిమ్మల్ని బాధపెట్టాలనే ఉద్దేశ్యం నాకు లేదు. ఇంకెప్పుడూ ఇలా బిహేవ్ చెయ్యను. దయచేసి మాట్లాడకుండా ఉండకండి. భరించలేను'' అన్నాడు.

ఆమె సీరియస్‌గా బేగ్ తీసుకుని బయల్దేరింది.

''మీరు నమ్మినా, నమ్మకున్నా నేను చెప్పినవన్నీ నిజాలే. నా కలలో కనబడిన అమ్మాయిని పెళ్ళి చేసుకోవాలనే సదుద్దేశ్యంతోనే అలా అడిగాను''

''అయితే ఆ పుట్టుమచ్చ లేకపోతే నన్ను పెళ్ళి చేసుకోరన్నమాట'' సీరియస్‌గానే అంది.

అతని గుండె రెట్టింపు వేగంతో కొట్టుకుంది.

''అయితే నేనంటే...'' అని ఆపేసాడు.

''ఇంతకన్నా వివరంగా చెప్పడం అవసరమా?''

''థేంక్యూ మేడమ్. నాకు చాలా ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా 'మేడమ్'కి 'మీరు'కి గుడ్ బై చెప్పేస్తున్నాను.

''మొన్న నీ మీద చాలా కోపం వచ్చింది. కానీ ఆలోచించాను. నువ్వు వెకిలిగా మాట్లాడే రకం కాదు. నీకొచ్చిన కలలమీద, పుట్టుమచ్చల శాస్త్రం మీద నమ్మకం లేకపోయినా, నీ ప్రేమ మీద నమ్మకం ఉంది''

''థాంక్యూ రవళీ. అంతా బాగానే ఉంది కానీ పుట్టుమచ్చ లేకపోతే పెళ్ళి చేసుకోవా అన్నావు కదా. కొంపతీసి లేదా?''

''మళ్ళీ మొదలుపెట్టావా? ఉండే ఉంటుందిలే'' నవ్వుతూ అంది.

''ఇది అన్యాయం. సరిగా చెప్పు''

''పెళ్ళయ్యాక ఎలాగూ తెలుస్తుంది కదా''

''అప్పుడు లేదని తేలితే. అది ఉంటేనే అదృష్టం పడుతుంది''

''నీ బాస్‌ని, నీకు నచ్చిన అమ్మాయిని పెళ్ళి చేసుకుంటున్నావు. అంటే అదృష్టవంతుడివే. అంటే పుట్టుమచ్చ ఉన్నట్టేగా''



''ఓరి బాబోయ్ ఈ సస్పెన్స్‌ని నేను భరించలేను. మరో విషయం చెప్పనా. అక్కడ పుట్టుమచ్చ ఉన్న ఆడది పడకగదిలో స్వర్గసుఖం ఇస్తుందట''

''మీ మగాళ్ళకి అది తప్ప వేరే ధ్యాస ఉండదేమో. భార్యాభర్తల మధ్య అనురాగం, అవగాహన ఉంటే ఏ ఆడదైనా స్వర్గసుఖాలు ఇవ్వగలదు. అంతేకానీ పుట్టుమచ్చలు, బాడీ కొలతలు ముఖ్యం కాదు''

''అసలు విషయం చెప్పలేం''

''మహానుభావా ఉంది సరేనా''

''అమ్మయ్య. ఇది నా జీవితంలో మరిచిపోలేని రోజు. నువ్వు ఒక్కసారి ఆ పుట్టుమచ్చని చూపించావంటే ఇంక పెళ్ళయ్యేదాకా ఏమీ అడగను''

''అంత ఆశ పనికి రాదు. పెళ్ళయ్యాకే బుజ్జులు చూపించబడతాయి''

''మధ్యేమార్గంగా ఒక పని చేద్దాం. లేడీస్ ఎవరి చేతనైనా థర్డ్‌పార్టీ ఇన్‌స్పెక్షన్‌కి ఎరేంజ్ చేస్తే''

ఆమెకి నవ్వు, కోపం ఒకసారే వచ్చాయి.

''సిగ్గులేదూ అలా మాట్లాడటానికి. పెళ్ళయ్యే దాకా ఇంక ఆ విషయం ఎత్తకు''

''సరే నీ మాట మీద నమ్మకంతో వదిలేస్తాను. ఈ విషయం వెంటనే అందరికీ చెప్పాలి''

''పుట్టుమచ్చ సంగతా''

''కాదు. మన పెళ్ళి సంగతి''

''ఆగండి బాబూ. పెద్దవాళ్ళు ఒప్పుకోవాలిగా''

''ఆ విషయం నాకొదిలేయ్''

''అది సరే. పెళ్ళయ్యాక కూడా నా సబార్డినేట్‌గా పనిచెయ్యడం నీకు అభ్యంతరం లేదుగా''

''చాలామందికి తెలియదు కానీ అలా ఉండటంలో ఒక సుఖముంది. ఆఫీసులో నువ్వు పైనుంటే ఇంట్లో నేనుంటాను. ఒకవేళ అక్కడ కూడా నువ్వు పైనుంటానంటే నాకు అభ్యంతరం లేదు''

''ఛీ..ఛీ..ఏం మాటలవి?''

''నేనేమన్నాను. ఇంటి దగ్గర కూడా నీదే అధికారం అన్నాను. నీకు వేరేలా అన్పించిందా?''

''నాకు ఏమీ అనిపించలేదు. ఈ విషయం ఇంక వదిలేయ్''

ఆ తర్వాత వ్యవహారాలు చకచకా జరిగిపోయాయి. రెండు వైపులా పెద్దవాళ్ళు అంగీకరించడంతో పెళ్ళి నిశ్చయం అయిపోయింది.

★ ★ ★

''కార్తీక్ నీకు ఒక ముఖ్యమైన విషయం చెప్పాలి'' లంచ్ అవర్లో అన్నాడు సాగర్. అతను కార్తీక్‌కి కొలీగ్. మంచి ఫ్రెండ్.

''ఏమిటి అంత ముఖ్య విషయం?''

''రవళి మేడమ్‌కి నువ్వనుకున్నట్టుగా అక్కడ పుట్టు మచ్చలేదు''

''వ్వాట్'' అదిరిపడ్డాడు కార్తీక్. ''నీకెలా తెలుసు'' అని గాభరాగా ప్రశ్నించాడు.

''నువ్వేం కంగారుపడకు. నాకీ విషయం సుమ చెప్పింది. రవళే తనతో అందిట. నీకు తెలుసుగా వాళ్ళిద్దరూ బెస్ట్‌ఫ్రెండ్స్'' అన్నాడు సాగర్.

సుమ సాగర్ భార్య. ఆ ఆఫీసులోనే పనిచేస్తోంది.

రవళి అలా ఎందుకు చెప్పి ఉంటుంది. నిజంగానే పుట్టుమచ్చ లేదా? అదే నిజమయితే ఎంత అన్యాయం. ఇప్పుడేం చెయ్యాలి. అన్నీ కుదిరి ఇంత దాకా వచ్చిందనే కాదు తాను ఎంతగానో ఇష్టపడుతున్న ఆమెను వదులుకోలేడు. పైగా ఇంత కాలం దొరకని పుట్టుమచ్చగల అమ్మాయి ఇక ముందు మాత్రం దొరుకుతుందని నమ్మకం ఏమిటి? అని ఒకసారి, అసలు తనని టెస్ట్ చెయ్య

## తనుశ్రీ గరిటె తిప్పిందంటే...

**గ్లామరస్ స్టార్ తనుశ్రీ దత్తాకి వంట చేయడంలో బోల్డన్ని మెళకువలు తెలుసునట. ఆమె గనక కిచెన్‌లోకి దూరిందంటే చాలు, ఎన్నో రకాల డిషెస్‌ని చకచకా చేసేస్తుందిట. టాప్ చెఫ్‌లకు కూడా రాని వంటకాలు ఆమె చేయగలదట. ఇంతకీ అసలు విషయం ఏంటో తెలుసా? ఇంటర్నేషనల్ స్థాయిలో పాపులర్ అయిన వంటకాల పుస్తకాల కలెక్షన్ ఆమె వంటగదిలో వున్నాయి. ఎంచక్కా ఆ పుస్తకాలు స్టడీ చేసేసి ఘుమఘుమలాడే రుచుల్ని అతిథులకి పంచి ఇస్తుందిట తనుశ్రీ. బానే వుంది!**

డానికే రవళి అలా చెప్పిందేమో లేకపోతే అంత పెద్ద జ్యోతిష్కుడు నమ్మకంగా చెప్పినప్పుడు పుట్టుమచ్చ లేకుండా ఎందుకుంటుంది అని ఒకసారి అనిపించింది.

★ ★ ★

కార్తీక్ రవళిల మొదటిరాత్రి. అతను గదిలో మంచంమీద కూర్చుని రవళి రాకకోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నాడు. కొన్ని యుగాలు గడిచాక ఆమె గదిలోకి అడుగుపెట్టింది. అసలే అందగత్తె.



ఆ అలంకరణలో రతీదేవిలా మెరిసిపోతోంది. అతను లేచి ఆమె దగ్గరకు వెళ్ళాడు. ఆమె సిగ్గుగా తల వంచుకుంది. అతను ఆమె భుజాలమీద చేతులు వేసి దగ్గరకు లాక్కున్నాడు. ఈమె తనది. ఎవ్వరూ తమని విడదీయలేరు. ఇది కలకాదు చెదిరిపోవడానికి. అతనికి ధైర్యంగానూ, ఆనందంగానూ అనిపించింది. ఇంక ఆ పుట్టుమచ్చ సస్పెన్స్ ఒక్కటే తేలాల్సి ఉంది. కొద్దిసేపట్లో అదీ తేలిపోతుంది.

''ఇంత సంపదను కొల్లగొట్టడం ఎక్కడి నుంచి మొదలుపెట్టాలో తెలియడం లేదు'' అంటూ అతను చేతుల్ని కిందకు పోనించి ఆమె పిరుదుల మీద వేసాడు.

''చాలామంది వీటిని నిర్లక్ష్యం చేస్తారు'' అన్నాడు వాటి మెత్తదనాన్ని ఆస్వాదిస్తూ. ఆమె మాట్లాడలేదు. ఆమె గెడ్డం కింద చెయ్యి పెట్టి తలను పైకెత్తాడు. ఆమె కళ్ళు మూసుకుని ఉంది. పెదవులు వణుకుతున్నాయి. మొహం అంతా చెమటలు పట్టి ఉంది.

''కౌగిలించుకుంటేనే ఇలా అయిపోయావు. మరి ఇంకా చాలా కార్యక్రమం ఉంది. ఎలా తట్టుకుంటావో'' నవ్వుతూ అన్నాడు.

''ప్లీజ్ లైట్ ఆఫ్ చేయండి''

''ఇంతటి అందాన్ని కోరి పెళ్ళి చేసుకున్నది చీకట్లో ఆనందించడానికా. సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్నారు. అంటే ఏ ఆనందాన్నయినా ముందు కళ్ళకి కలిగిస్తే అవి అన్ని అవయవాలనీ ఏక్టివేట్ చేస్తాయని అర్థం''

''అది కాదు దాని అర్థం''

''ఏదో ఒకటి. ముందు నిన్ను బంధ విముక్తురాలిని చెయ్యాలి'' అని ఆమె పైటను తొలగించాడు. నిండుగా ఉన్న ఆమె సంపదను చూసి అచ్చెరువొందాడు. కలలో కన్నా అందంగా ఉందే అనుకున్నాడు. అతని చేతులు ఆమెను ఎక్కడెక్కడో తాకుతున్నాయి. ఆమె ఆ స్పర్శా సుఖాన్ని కళ్ళు, పెదవులు నొక్కి పెట్టడం ద్వారా తనలోనే ఇముడ్చుకుంటోంది. అతని చేతులు ఆమె జాకెట్ హుక్స్‌మీద పడ్డాయి. ఒక్కొక్క హుక్కూ ఊడుతుంటే బయట పడబోయే అందాల గురించి, పుట్టుమచ్చ గురించి అతనికి టెన్షన్‌గా ఉంది. జాకెట్‌ను ఆమె వంటి నుంచి వేరు చేసాడు. రిజల్టుని బ్రా కొద్దిసేపు వాయిదా వేసింది.

## ఆర్తీకి మంచిరోజులు!

**ఆమధ్య వరస పరాజయాలతోపాటు నిజ జీవితంలో కొన్ని 'సమస్య'ల వల్ల అశాంతిపాలైన ఆర్తీ అగర్వాల్‌కి మళ్ళీ మంచిరోజులొస్తున్నాయేమో అనిపిస్తోంది. తాజాగా ఆమె నటించిన 'అందాల రాముడు' విజయం సాధించడం శుభసూచకంగా భావించవచ్చు. ఇందులో హీరోగా నటించిన సునీల్‌కి వస్తున్న సరికొత్త పాపులారిటీ మాట అటుంచితే, హీరోయిన్‌గా ఆర్తీ కెరీర్‌కి కూడా మంచి బూస్టనిచ్చేదిగా ఈ సినిమాని భావించవచ్చుననేది సినీవర్గాల సమీక్షలు. మంచిదే కదా!**

''కలలో ఇది లేదే'' అన్నాడు ఊహించని శత్రువును చూసినట్టు చూస్తూ. అప్పుడు లేనిదేమిటో ఇప్పుడు ఉన్నదేమిటో ఆమెకి అర్థం కాలేదు.

★ ★ ★

మర్నాడు ఉదయం కార్తీక్ పేపర్ చూస్తుంటే అతని సెల్ రింగయింది.

''హలో కార్తీక్ సాగర్‌ని మాట్లాడుతున్నాను. ఫస్ట్‌నైట్ బాగా జరిగిందనుకుంటాను''

కార్తీక్ నవ్వాడు.

''ఇంతకీ పుట్టుమచ్చ ఉందా? లేదా?'' అన్నాడు సాగర్.

కార్తీక్ అదిరిపడి పక్కకు చూసాడు. పక్కన మామగారు, పినమామగారు మాట్లాడుకుంటున్నారు. కార్తీక్ గబగబా బయటికి వచ్చాడు.

''మాట్లాడవేం'' అడిగాడు సాగర్.

''షటప్. నా పెళ్ళాం పుట్టుమచ్చ గురించి నీకెందుకు?'' కోపంగా అన్నాడు కార్తీక్.

''తప్పుగా అనుకోకు గురూ. ఆమె నా సిస్టర్ లాంటిది. పుట్టుమచ్చ ఉందోలేదో అనే టెన్షన్‌లో నిన్న రాత్రి సరిగ్గా నిద్ర కూడా పట్టలేదు. ప్లీజ్ చెప్పురా..ఎవరి దగ్గరా అనను''

''మధ్యలో నీకు టెన్షన్ ఎందుకు?'' చిరాగ్గా అన్నాడు.

''నా భార్య నీతో అనొద్దన్నా వినకుండా స్నేహితుడివి అనే ఉద్దేశ్యంతో అంత ముఖ్యమైన ఇన్‌ఫర్మేషన్ ఇచ్చాను కదా. ఆ మాత్రం కృతజ్ఞత లేదా?''

''అబ్బ చంపుతున్నావురా. నిన్న చూడటం మరిచిపోయాను''

''చెబితే నమ్మేటట్టుండాలి''

''అసలు విషయం చెప్పనా...నిన్న రాత్రి సరిగ్గా ఆ సమయానికి మా ఏరియాలో కరెంటు పోయింది. కరెంట్ వచ్చేసరికి మేం నిద్రపోయాం''

''పోనీ ఇవాళ రాత్రి ఉంచుతావా. రేపు ఫోన్ చేస్తాను''

''ఇదేమైనా పేపర్లో ప్రకటనా చూసి ఉంచడానికి. నేను ఇవాళ చూడవచ్చు, రేపు చూడవచ్చు, సంవత్సరం తర్వాతైనా చూడవచ్చు. లేదూ జీవితమంతా చీకట్లోనే గడిపేయవచ్చు. అది నా ఇష్టం. ఇంకోసారి ఈ విషయం ఎత్తితే చంపేస్తాను'' అని సెల్ ఆఫ్ చేసాడు కార్తీక్.

☆